సంపుటి 35 సంచిక 114 ఫిబ్రవరి 2019

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



సప్తాస్వరథమారుఢం ప్రచండం కశ్యపాత్మజం I

శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహం II

## విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి.......... 2

సెక్రెటరీ రిపోర్ట్ – రమేష్ మన్నె.......... 3


## శీర్షికలు


సాయితో సాయి బా.ని.స. – త్యాగరాజు ఆత్రేయపురపు .......... 7

దైవారాధన – శ్రీ పెయ్యేటి రంగారావు.......... 10

తెలుగు వ్యాకరణం – కట్టుపల్లి ప్రసాద్.......... 11

అమ్మతనం అంటే - గంటిభానుమతి.......... 24

సంగీతనాదామృతం - పద్మ మల్లెల.......... 30

అల్లం వెల్లుల్లి పేస్ట్- శ్రీదేవి పెయ్యేటి.......... 32

పొడుపు కథలు .......... 34

గిలిగింతలు .......... 35

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

మన తెలుగు వాహిని పాఠకలోకానికి శుభవందనాలతో స్వాగతం పలుకుతూ ఫిబ్రవరి మాసం పత్రిక అందిస్తున్నాము. వ్యాకరణం చంధస్సు పాఠలు ఈ నెలతో ముగిసాయి. గురుతుల్యులు శ్రీ కట్టుపల్లి ప్రసాద్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఇంతటి విలువైన విషయాలను ప్రతి నెల క్రమం తప్పకుండా అందచేసారు. మన తెలుగు రాష్ట్రం నుంచి ప్రముఖ రచయిత్రి శ్రీమతి గంటి భానుమతి గారు అమ్మతనం కథానిక అందచేసారు. సంగీతంలో పరిశోధన చేసిన డాక్టర్ మల్లెల పద్మ గారు 'సంగీతనాదమృతం' వ్యాసంతో మనకి విలువైన సంగీతవిజ్ఞానాన్ని అందచేస్తున్నారు.

ప్రతినెల మొదటి వారంలోనే వాహినిలో విలువైన విషయాలు పొందుపరచి మీ ముందుకు తేవాలనే సత్సంకల్పంతో ఉన్నాగాని, కొన్ని అనివార్య కారణాలవల్ల జాప్యం జరిగింది. ప్రియపాఠకులు మన్నించి మీ సహకారాన్ని ఎప్పటిలాగనే అందించాలని ఆశిస్తున్నాము.

మార్చి నెల వాహిని మీ ముందుకు వచ్చేలోగా ఈ ఫిబ్రవరి పత్రిక ఒకసారి పూర్తిగా చదివేయండి, చదివించండి. సదా మీ శ్రేయస్సునే కాంక్షిస్తూ...... మీ శ్రేయోభిలాషి,

విజయ గొల్లపూడి 0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజులు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: రమేష్ మన్నె
0401 507 409


ట్రేసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: నరసింహరావు పెద్దాడ
0456 226 000


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ పెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు పెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear respected STA members,

Welcome to the January and February edition of the Secretary's Report.

English New Year just welcomed all of us and long holiday break almost finished. Most of us now busy with our day to day jobs. New academic year also started for Schools, TAFEs and universities, this makes our children also busy with their studies, sports and games. February makes most of us to come out of holiday mood and get into our normal busy life. Our Telugu New Year Ugadi also around the corner, Ugadi means a lot for our Telugu Community, Ugadi pachadi, panchanga sravanam, new clothes, gatherings, celebrations and etc.

**TELUGU BADI AT Holsworthy**

Proud to announce that now we have re-opened Telugu Badi on03/02/2019 at Holsworthy Public School at 36 Infantry Parade Holsworthy NSW 2173, there are many young families live around this area, it's a good opportunity for young kids to utilise this facility and learn our mother language and culture.

STA EC expressing many thanks to Telugu Badi convenor Mallik garu,Telugu Badi Sub-committee members and our teachers for their hard work and commitment in re starting this school. We all wish this school to grow with many kids and provide opportunity to our young kids to learn Telugu Language.

**2019 UGADI CELEBRATIONS**

As most of you already aware, the executive committee has started preparations for our 26th Ugadi celebrations. This year, Ugadi celebrations event will be held on 14th **April 2019** at **Roselea Community Centre, 645-671 Pennant Hills Rd, and Beecroft NSW 2119.** Please kindly mark your calendars for this exciting and memorable event. The venue has plenty of parking

**Overseas Artists**

Executive Committee now has finalised the overseas artists and happy to share with you all that VISA's, air tickets and accommodation arrangements are in progress. Our overseas guests are Lyricist Sri Chandra Bose garu, Play Back singer and Music Director Sri Nemani Partha Saradhi Garu and play back Singers Sri Boda Mallikharjuna Rao garu and Smt. Madhurapantula Gopika Poornima garu.

**VOLUNTEERS**

Volunteers are the backbone of any successful event. We are looking for many volunteers to participate in the lead up to the event and on the event day and after. We request that any interested members to contact EC members for more details and registration.

**2019 UGADI TICKETS**

I'm requesting you all to purchase tickets in advance; tickets are available from any EC member

**Upcoming Activities:**

1) Ugadi

Date: 14/04/2019

Time: 3:00-9.00pm

Venue: Roselea Community Centre, 645-671 Pennant Hills Rd, Beecroft NSW 2119

**New Life Members Jan / Feb 2019**

| TITLE | FIRST_NAME | *LAST_NAME* |
|---|---|---|
| Mrs | Pushpa | Kakani |
| Mrs | Supriya | Vankadhara |

Best Regards,

Ramesh Manne

Secretary, Sydney Telugu Association



**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖


Surya
Namaskar


యలాగా ఏడుస్తోందిగా_
అందికని దూచిపుచ్చుకుని ఓటేచ్చుకుంటే సరి

**అనువాదం శ్రీ త్యాగరాజు ఆత్రేయపురపు, హైద్రాబాద్**



బాబాతో సాయిబానిస అనుభవాలు 10

శ్రీ సాయి సచ్చరిత్రలోని 40 వ అధ్యాయాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాము. అందులో శ్రీసాయి 1917 వ సంవత్సరం హెూలీ పండుగ తెల్లవారుజామున హేమాద్రిపంతుకు కలలో చక్కని దుస్తులు ధరించిన ఒక సన్యాసి రూపములో దర్శనమిచ్చి, హేమాద్రిపంత్ ఇంటికి మధ్యాహ్నము భోజనానికి వస్తానని తెలియచేశారు. భోజన సమయానికి ముందుగా ఒక పటం రూపంలో శ్రీసాయి వచ్చి తమ మాటను నిలబెట్టుకున్నారు. ఇటువంటి అనుభవాన్నే నాకు కూడా కలిగించి, శ్రీసాయి తాను జీవించి ఉండగా తన భక్తులను ఏవిధంగా అనుగ్రహించారో ఇప్పటికీ అదే రీతిలో అనుగ్రహిస్తున్నారని తెలుస్తోంది.

అది 1996 వ సంవత్సరం మార్చి నెల. ఒక ఆదివారమునాడు వేకువజామునే సాయి మా ఫ్యాక్టరీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రూపంలో దర్శనమిచ్చి, మధ్యాహ్నము మాయింటికి భోజనానికి వస్తానని చెప్పారు. ఈ విషయాన్ని నేను

ఉదయము నా భార్యకు తెలియచేసి మధ్యాహ్నం రాబోయె అతిథి కోసం కూడా వంట చేయమని చెప్పాను. నా భార్య కూడా సాయి భక్తురాలయినప్పటికీ, మా కుటుంబంతో చీఫ్ ఎగ్జిక్యూటివ్ గారికి రాకపోకలు లేకపోవడం వల్ల అది సాధ్యమేనా అని సందేహించింది. ఏది ఏమయినప్పటికి తను మాత్రం వచ్చే అతిధికి కూడా వంట చేసి ఉంచింది. మధ్యాహ్నం భోజనం వేళకు నేను పిలవకుండానే ఎవరయినా వస్తారని నా మనస్సుకు అనిపించింది.

మధ్యాహ్నం ఒంటిగంటయినా ఎవరూ రాలేదు. , ఇక, ఇంత వేళ దాటి ఎవరు మాత్రం వస్తారని చెప్పి, నా భార్య ఆకలితో ఉండలేక ఒంటిగంట పావుకు భోజనానికి ఉపక్రమించింది. నేను కొంచెం అసహనంతో ఉన్నాను. సాయి తప్పకుండా ఏదో ఒక రూపంలో వస్తారనే గట్టి నమ్మకంతో ఉన్నాను. నామనసు సాయి మీద నమ్మకము  నా భార్యకు ఉన్న అపనమ్మకానికి మధ్య ఊగిసలాడటం మొదలెట్టింది. ఇక ఏమీ చేయలేక నా భార్య ఆదేశం ప్రకారం మధ్యాహ్నము రెండుగంటలకు భోజనానికి ఉపక్రమించాను. ఆ భోజన సమయంలో బాబా నామస్మరణే చేయసాగాను. నేను భోజనము పూర్తి చేసే సమయానికి మా యింటి కాలింగ్ బెల్లు మ్రోగింది. నేను ఎవరు వచ్చి ఉంటారా అని ఆలోచిస్తున్న సమయంలో నా భార్య తలుపు తెరిచి నా ఆఫీసులో నా దగ్గిర పనిచేస్తున్న కార్మికుడు శ్రీ సత్తెయ్య వచ్చారని చెప్పింది.

సాధారణంగా నా ఆఫీసునుంచి నా యింటికి నన్ను కలవడానికి ఎవరూ రారు. ఇదంతా కూడా సాయి ప్రేరణతో జరిగిందా అనే భావన నా మనసులో కలిగింది. నేను నా చేతులు కడుగుకుని అతనిని నా ముందు గదిలో ఉన్న కుర్చీలో కూర్చుండబెట్టి "ఏమిటి సత్తెయ్యా! ఈ వేళకాని వేళలో నా యింటికి వచ్చినావని అడిగాను. అతను చెప్పిన మాటలు మీకిప్పుడు తెలియపరుస్తున్నాను. "సారూ, మధ్యాహ్నము నా డ్యూటీ పూర్తి చేసుకుని బస్సులో ఇంటికి వెడుతూ, మీ వీధిలోంచి వెడుతుండగా ఆకలితో ఉన్న నాకు తినడానికి మీయింట ఏదయినా దొరుకుతుందనే ఉద్ధేశ్యంతో మీయింటికి వచ్చాను."

రాత్రి కలలో శ్రీ సాయి మా కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రూపములో దర్శనమిచ్చి నా దగ్గిర పనిచేస్తున్న ఒక సాధారణ కార్మికుడి రూపములో నా ఇంట భోజనానికి రావడము నన్ను ఆశ్చర్య పరిచింది. అప్పటికే నేను, నా భార్య భోజనము పూర్తి చేసి ఉన్నాము. మరి వచ్చిన అతిధికి ఎంగిలి భోజనము పెట్టడానికి మనస్సు అంగీకరించలేదు. అప్పుడు నా భార్య ఉదయము తాజాగా చేసిన జంతికలను ఒక ప్లేటులో తెచ్చి శ్రీ సత్తెయ్యకు తినమని కోరింది. నా భార్య చేసిన ఈ మంచి పనికి నా హృదయము ఆనందముతో నిండిపోయినది. ఆనాడు హేమాద్రిపంత్ ఇంటికి బాబా నీవు సన్యాసి రూపములో వస్తానని చెప్పి పటము రూపములో వచ్చి హేమాద్రిపంత్ ను వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించావు కదా, మరి ఈ రోజు నీవు చీఫ్ ఎగ్జిక్యూటివ్ రూపములో వస్తానని చెప్పి ఒక సాధారణ

కార్మికుడి రూపములో వచ్చినావు కదా ఏది ఏమైనా నీ ఆశీర్వచనాలు మాకు ప్రసాదించమని వేడుకున్నాను. అదే సమయములో మా ఆఫీసు కార్మికుడు శ్రీ సత్తెయ్య నా భార్య పెట్టినటువంటి జంతికలను కడుపారా తిని ఒక గ్లాసు మంచినీరు త్రాగి ఒక చిరు నవ్వు చిందించి వెళ్ళివస్తానని చెప్పాడు. శ్రీ సాయి శ్రీ సత్తెయ్య రూపములో మనింటికి వచ్చారని నాభార్య చెప్పటము నాకు నా భార్యకు సాయిపై ఉన్న నమ్మకమును రెట్టింపు చేసింది.

జై సాయిరామ్

❖❖❖❖❖

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

❖❖❖❖❖



❖❖❖❖❖

# దైవారాధన

- శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్




విచ్చేసిన మహానుభావులందరికీ స్వాగతం. దయచేసి ఒక్కొక్కరుగా నా ఈ ప్రశ్నకు సమాధానం చెప్పండి. మీ ఇష్టదైవం ఎవరు, మీరు ఎవరిని ఆరాధిస్తారు?

నేను వినాయకుడిని పూజిస్తాను.

నేను శివుడిని ఆరాధిస్తాను.

నా ఇష్టదైవం కలియుగదైవం వేంకటేశ్వరస్వామి.

ఆదర్శమూర్తి రామచంద్రుడే నా ఆరాధ్యదైవం.

అమ్మ, లలితాపరమేశ్వరినే నేను ఎప్పుడూ పూజిస్తాను.

నాకు రాజరాజేశ్వరీదేవి అంటే ఇష్టం.

నేను సూర్యనారాయణకు నమస్కరిస్తాను.

నేను గాయత్రిని ధ్యానిస్తాను.

జిష్ణువు, సర్వాంతర్యామి అయిన విష్ణువునే నేను ఎల్లెడలా ధ్యానిస్తాను.

విరించి మనోహరి అయిన సరస్వతీదేవినే నేను పూజిస్తాను.

నేను పార్వతీదేవిని అర్చిస్తాను.

నాకు నరసింహస్వామి అంటే ఇష్టం.

నేను హనుమంతుడిని ఆరాధిస్తాను.

నేను నా తలిదండ్రుల్నే ఎప్పుడూ పూజిస్తాను.

సమాధానాలు వింటున్న పరమాత్మ చిరునవ్వు నవ్వి అన్నాడు: 'మీరందరూ నాకు ఇష్టులే. ఏ రూపంలో నైనా ఆరాధించండి. ఎవరికైనా నమస్కరించండి. శిలకు మ్రొక్కండి. నదులకు పూజ చేయండి. చెట్లు, చేమలను అర్చించండి. సూర్యనారాయణుడికి నమస్కరించండి. పంచభూతాలను సేవించండి. మీకు జన్మనిచ్చిన తలిదండ్రులనే సేవించుకోండి. మీ పూజలు, నమస్కారాలు, మొక్కులు అన్నీ నాకే చేరుతాయి. మీ కర్మ పరిపాకమైనాక, మీరు జనన మరణ చక్రం నుంచి విముక్తులైనప్పుడు మీరు నాలోనే ఐక్యమవుతారు.

❖❖❖❖❖

## తెలుగు వ్యాకరణము

- శ్రీ ప్రసాద్ కట్టుపల్లి, హైద్రాబాద్



ఛందశ్శాస్త్రం..11 వ భాగము (చివరి భాగము)

అయితే ఇక్కడ కూడ మనం మత్తేభ విక్రీడితము ను శార్ధూల విక్రీడితము గను శార్ధూల విక్రీడితము ను మత్తేభ విక్రీడితము గను మార్చవచ్చు అది ఏ విధముగనో చూద్దాము,,,,,,,,

స భ ర న మ య వ

I I U UII UIU I I I UUU I U U IU

భవరో గప్రవి నాశనౌ షదక లాప్రావీ ణ్యగణ్యం డుశై

పై పాదమునందు,,,స భ ర న మ య వ (లగం) అనే గణాలు వాడ బడి వ్రాసిన మత్తేభ విక్రీడిత పద్య పాదము కదా

మ స జ స త త గ

UUU I I U IU I I IU UUI UU I U

భారోగ ప్రవినా శనౌష దకలా ప్రావీణ్య గణ్యుండు శై

మ స జ స త త గ అనే గణాలతో ..,,ప్రాస నియమం పాటింపబడి,,13 వ అక్షర మైన "ప్రా"యతిస్థానమందు వచ్చినది 19 అక్షరాలుగా మారి మత్తేభ విక్రీడిత పద్య పాదము శార్ధూల విక్రీడిత పద్య పాదముగా మారినది

అలాగే శార్ధూల విక్రీడిత పద్య పాదము మత్తేభ విక్రీడితముగా రూపాంతరము చెందటం చూద్దాము.,,,,

మ స జ స త త గ

UUU I I U I U I I I U U U I UUI U

పాలోనీ-రొసుఖం-బొకష్ట-మొయిక-న్పావంబొ-పుణ్యంబొ తా

(ఇది శార్ధూల విక్రీడిత పద్య పాదము కదా,,,)

స భ ర న మ య వ

I I U UI I U I U I I I U U U IUU IU

పపలో-నీరొసు-ఖంబొక-ష్టమొయి-కన్నావం-బొపుణ్యం-బొతా ,

,,ఈవిదముగా స భ ర న మ య వ అనే గణాలతోను,,20 అక్షరాలుండి 14 వ అక్షరం యతి మైత్రితో,, మత్తేభ విక్రీడిత పద్య పాదమై మెప్పు చున్నది ,,, మీరందరు ఇక్కడ జరిగిన చమత్కారము గమనించే ఉంటారు,,,,

ఏమనగా ఒక గురువు అక్షరానికి బదులుగా ,,,రెండు లఘులు వ్రాయటం(మార్చటము),,లేదా రెండు లఘువులను ఒక గురువుగా మార్చి వ్రాయటము వలన సాధ్యమౌతున్నది.,,వృత్తములు కేవలము గురు లఘువుల ప్రాముఖ్యం కలవి కావున సాధ్యమైనది,, మీరు కూడ శ్రద్ద వహించి సాధన చేసినచో,,,ఇటువంటి చమత్కారములతో పద్య రచనలు చేయగలరు సాధన చేయండి,,,,

మత్తకోకిలా వృత్తము,,,,,

1.గణాలు.,,,

ర స జ జ భ ర

UIU IIU IUI IUI UII UIU

2.యతి.,,,,,11 వ అక్షరము

3.ప్రాస నియమము కలదు

4.అక్షర నియతి,,,,,18 క్షరములు.

ఉదాహరణకు ,,,,,,

తీగయుయ్యెల నూఁగు జల్లని తియ్యమామిడి మోకలం

దాగు ◌ఁబువ్వల తేనెసోనల ◌ఁదారుఁగేతకిఁజేరుఁబు

న్నాగ పూగ మహాగ వీధుల నాట్యముల్ పచరించు నా

భోగ నాగలతా గృహంబుల భోగముల్లను పేడుకన్!

ర స జ జ భ ర

U I U I I U I U I I U I U I I U I U

తీగయు-య్యెలనూ-గుజల్ల-నితియ్య-మామిడి-మోకలం

పై పద్య పాదమునందు మనం చూచినచో..,.

ర స జ జ భ ర అనే గణాలు వాడటం జరిగినది

1వ అక్షరం "తీ",,,కు 11వ అక్షరం "తి" కు యతి మైత్రి కుదిరినది

ప్రాసగా,,,"గ" కారము వాడబడినది ,

18 అక్షరములుండి అక్షర నియతి పాటించ బడినది

కావున ఈ పద్య పాదము మత్తకోకిల పద్య పాద మైనది,,,,,,,మిగిలిన మూడు పాదములు మీరు సాదన చేయ గలరు,,,,

ఇంద్రవజ్ర వృత్తము..........

1..గణాలు,,,

త త జ గా

UU| UU| |U| UU

2..యతి ప్రతి పాదము లోను 8 వ అక్షరం

3..ప్రాస నియమాం కలదు.,,

4..అక్షర నియతి,,,,11

తారామణీ పూర్ణు డు దారుడేమో

నీరాకఁ దెల్పంగను నేంచి జ్యోత్స్నల్

పారాడగా జేసెగ భావనల్ యిం

పారంగ నోరాణి శెభాసుగానూ

గణ విభజన పరికించినచో

త త జ గా

U U | U U | | U | U U

తారామ -ణీపూర్ణు-డుదారు-డేమో

త త జ గా

U U | U U | | U | U U

నీరాకఁ-దెల్పంగ -నునేంచి-జ్యోత్స్నల్

త త జ గా

U U | U U | | U | U U

పారాడ -గాజేసె-గభావ-నల్ యిం

త త జ గా

U U | U U | | U | U U

పారంగ -నోరాణి-శెభాసు -గానూ

1.త త జ గగ .,,,అనే గణాలు వాడ బడ్డాయి

2.1వ అక్షరం 8 అక్షరం

తా...... .....దా తో

నీ............నే తో

పా............బా తో

పా.............భా..తో యతి వేయబడినది

3..ర అనే అక్షరము రేఫ ప్రాసగా వాడబడినది,

4...11 అక్షరాల నియతి పాటించ బడినది,,

కనుక ఇది ఇంద్రవజ్ర వృత్త పద్యమైనది,

దండకము,.,.,,...... లక్షణములు

1.దండకము ఎల్లవేళలా,,స- న -హ అనే గణాలతో గాని త గణము తో గాని ప్రారంభం చేయ వలెను.

2.పిమ్మట ఎన్ని గణాలైనా "త"గణము మాత్రమే వాడ వలెను,

3.చిట్ట చివరి అక్షరం,,"గురువు" తోనే ముగించాలి,

4..ప్రాస,,,,,,యతి,,,,,వేరే గణ వాడకము,,,అక్షర నియతి లేదు ,

సాదారణముగా దండకము "శ్రీ" అనే అక్షరంతో ప్రారంభం చేయ బడుతుంది.,,

క్రింది దండకము రాజు రాణుల ప్రేమను వర్ణిస్తూ,,,ప్రేమతోనే ప్రారంభించ బడింది,

ప్రేమాను రాగమ్ము తోనిండి సౌందర్య సౌభాగ్య భాగ్యంబుతో కూడి యంగాంగ మందింపు నొంపుల్,నయంబైద్రుడంబొచు,చూడంగ చూడంగ యానంద సందోహ మందాకినీ వాకిటన్మున్గి సౌఖ్యాంత రంగాల గాలంబులంబుచ్చి, ప్రేమామృతాస్వాద నారాగధారల్ సదార్గ్రోలి,ఏవేళ యంగ్రొత్త లై చిత్తముల్ ఏకమైదేహముల్ దగ్గరై, ఇద్దరున్ ఒక్కరై ఒక్కటే లోకమై లోకమేరీతి సాగంగ గా బోయినన్ నేర్వగాలేని వారై,ప్రభూతోజ్జ్వలానంతరాగైక్యులై భోగులై నిత్య శృంగార సామ్రాజ్య పట్టాభిషేకాఢ్యులై. రాణియున్ రాజులేఖోన్ముఖోద్దీప్తులై.పొంగుడెందాలతో,నింగియున్నేలయుంగూడియున్నట్లుగౌరీశులట్లున్.రమానాధు లట్లున్,రతీ మన్మథుల్ వోలె రంజిల్లి,రాగిల్లి శోభిల్లి భాసిల్లి రెన్నో నిశల్ ఒక్కరీతిన్ యిలాసాగి పోగంగ తామిర్వురు న్నొక్కటై జీవికల్ సాగజేసారు గా,

సాదన,,చూద్దాం.,,

త త త త త

U U I U U I U UI U U I U U I

ప్రేమాను రాగమ్ము తోనిండి సౌందర్య సౌభాగ్య

త U U I త UUI త UUI త UUI త UUI త UUI

భాగ్యంబు తోగూడి ------------ ----------- ------------- -------------

త UUI త UUI త UUI త UUI త UUI త UUI త UUI

--------- -------------- ---------- ----------- ----------- -------- -------

త UUI త UUI త UUI త UUI త UUI త UUI త UUI

---------- --------- -------------- ---------- -------- --------- -----------

త UUI త UUI త UUI త UUI త UUI త UUI గ.U

---------- ------------ --------- --------- ---------- --------- గా

ఈ విదముగా త గణంతో ప్రారంభించ బడి,,అన్నీ తగణాలు వ్రాసుకుంటూ చివరగా గురువుతో ముగించ బడినది కావున ఇది దండకము,,,

ముఖ్యమైన వృత్తాలు మాత్రమే ఉదహరించుట జరిగినది కాని బహు వృత్తములు కలవు వీలైతే తదనంతర పాఠాలలో మిగిలినవి తెలియ చేయ గలను,

జాతులలో కొన్ని పద్యాలు వాటి లక్షణాలు

కంద పద్యము లక్షణములు..,,.....

కంద పద్యానికి నియమాలు ఎక్కువ. అందుకే కందం రాసిన వాడే కవి, పందిని (ముళ్ళ పంది/అడవి పంది) బొడిచిన వాడే బంటు అంటారు. ముఖ్యంగా శతకాలు ఈ చందస్సు లో ఉంటాయి.

1.భ జ స నల గగ.,అనే గణాలు మాత్రమే
ఈ కంద పద్యానికి (చతుర్మాత్ర గణాలు ) వాడాలి.

1.భగణం UII (ఒక గురువు రెండు లఘువులు) నాలుగు మాత్రలు
2.జగణం IUI (లఘువు,,గురువు..,లఘువు)నాలుగు మాత్రలు
3.సగణం IIU ,,.(2లఘువులు...1గురువు) నాలుగు మాత్రలు
4.నలము IIII..... (4 లఘువులు)నాలుగు మాత్రలు
5.గగము. UU.....(రెండు గురువులు) నాలుగు మాత్రలు

పై ఐదు గణాలూ 4 మాత్రల గణాలే, వీటిని మాత్రమే కంద పద్యం వ్రాయడానికి ఉపయోగించాలి.
చతుర్మాత్రా గణాలు అంటే నాలుగు మాత్రల కాలములో పలికెడి గణాలు(4 చిటికెల కాలము)అని అర్థం

2\. 1, 3 పాదాలలో మూడు గణాలూ..2, 4 పాదాలలో ఐదు గణాలు ఉంటాయి.

3\. అంటే 1, 2 పాదాలు కలసి 8 గణాలు, 3, 4 పాదాలు కలసి 8 గణాలూ ఉంటాయి.

4\. 2---4 పాదాల చివర గురువు రావాలి కావున గగ.,,లేదా స గణము మాత్రమే వ్రాయాలి

5\. బేసిని జ గణం వాడ రాదు.అనగా1, 3, 5, 7 గణాలలో "జగణం" ఉండరాదు.

6\. 6 వ గణం లో తప్పనిసరిగా "జగణం" లేక "నలము" ఉండాలి.

7\. మొదటి పాదం గురువు తో ప్రారంభిస్తే, అన్ని పాదాలూ గురువు తోనే మొదలవ్వాలి మొదటిపాదం లఘువు తో ప్రారంభిస్తే అన్ని పాదాలూ లఘువు తో మొదలవ్వాలి.

8\. 2.....,4 పాదాలలో యతి మైత్రి ఉంది. ఈ పాదాలలో, మొదటి గణం మొదటి అక్షరానికీ..నాల్గవ గణం మొదటి అక్షరానికీ యతినియమము కలదు.,,(1--3 పాదాలలో వ్రాయునది మూడు గణములు మాత్రమే కనుక యతినియమము లేదు)

9..ప్రాస నియమము కలదు.కాని  ప్రాస యతి చెల్లదు

ఉదాహరణకు

కం.

వందే రాజీవ నయన

వందే నవనీత హృదయ వందిత చరణా |

వందే శ్రీధర దేవా

వందే భృగుతనయ సకల పాపవిధారా ||

(శ్రీమతి padmini Priyadarshini ,,,ముఖపుస్తకం)

గణ విభజన  పరిశీలించండి..........

గగ[4] గగ[4] నల [4]

U U UU | | | |
వందే - రాజీ - వనయన

గగ[4] స [4] నల [4] భ [4] స [4]

UU | | U | | | | U | | | | U
వందే - నవనీ - తహృదయ - వందిత - చరణా

గగ [4] భ [4] గగ[4]

U U U | | UU
వందే - శ్రీధర - దేవా

గగ [4] నల [4] నల [4] భ [4] గా [4]

U U | | | | | | | | U | | UU
వందే - భృగుతన - యసకల పాపవి - ధారా

కం,

పరిమళము మత్తు గొల్పగ

మురియు ను రమణులు జడలకు ముదమున పెట్టీ

పరికించి జూడ రమణుడు

విరియును సిగ్గులొలుకుచుసె వికసిత వదనం!!

(శ్రీమతి హంస గీతి.,,,,,ముఖపుస్తకము)

గణవిభజన చూద్దాం........

నల [4] జ [4] భ [4]

| | | | | U | U | |
పరిమళ-ముమత్తు-గొల్పగ

నల [4]నల [4]నల [4]నల [4]గా [4]

| | | | | | | | | | | | | | | | U U

మురియును-రమణులు-జడలకు-ముదమున-పెట్టీ

స [4] జ [4] నల [4]

| | U | U | | | | |
పరికిం-చిజూడ-రమణుడు

నల [4] భ [4] నల [4] నల [4] స [4]

| | | | U | | | | | | | | | | | | U
విరియును-సిగ్గులో-లుకుచునె-వికసిత-వదనం

కంద పద్య లక్షణములన్నీ పాటింపబడి పైన ఉదహరించిన రెండు పద్యాలు కంద పద్యములైనవి....

(శ్రీమతి పద్మిని ప్రియదర్శిని ......శ్రీమతి హంస గీతి గార్లకు ధన్యవాదాలు )

2..ద్విపద,,,

,,,,దీనికి రెండు పాదములు మాత్రమే ఉండును కావున ద్విపద అయినది.,

1.గణాలు 3.ఇంద్ర గణాలు 1 సూర్య గణముండును

2.మూడవ గణం ప్రధమాక్షరము యతి స్థానము

3.ప్రాస నియమము కలదు

4.ద్విపదకు ప్రాసయతి కూడదు

5.రెండు పాదాలను కలుపరాదు,విడి విడిగా ఉండాలి

ఉదాహరణకు

ఎక్కడా గురుడని యెరుగని నీకు

నక్కటా గురుడు విశ్వామిత్రు డయ్యె

ఇంద్ర ఇంద్ర ఇంద్ర సూర్య

U|U |||| |||| U|
ఎక్కడా -గురుడని -యెరుగని - నీ కు

ఇంద్ర ఇంద్ర ఇంద్ర సూర్య

U | U | | |U UU| U |
నక్కటా -గురుడువి-శ్వామిత్రు -డయ్యె

3 ఇంద్ర.1సూర్య, గణాలు,,,ఎ అనే మొదటి అక్షరానికి యె అనే 3 వ గణం మొదటి అక్షరంతో యతి చెల్లనది

క్క అనే ద్విత్వ క కార ప్రాస వాడ బడినది

2.పాదాలతో వ్రాయ బడినది కావున ఇది ద్విపద అయినది,,,,,,

3.మంజరీ ద్విపద,,,,

ద్విపద కు మంజరీ ద్విపదకు ఒకే ఒక్క వ్యత్యాసము కలదు,,,అది ద్విపదకు ప్రాస నియతి కలదు కాని మంజరీ ద్విపదకు ప్రాస నియతి లేదు.,,

ఇది ఒక్కటి మాత్రమే ద్విపదకు మంజరీ ద్విపదకు కల భేదము,,,మిగిలిన నీయమములన్నియు ద్విపద నీయములే యధాతధంగా ఉంటాయి,,,,,

ఉప జాతులు వాటి స్వరూపాలు,,,,

1.ఆట వెలది.,,

a)1......3.....పాదాలు 3 సూర్య గణములు 2..ఇంద్ర గణములుండును

2......4.......పాదాలు 5 సూర్య గణములుండును

(రెండు పాదములు కలిపి 10 గణములుండును)

b) ప్రతి పాదము నాలుగవ గణము ప్రధమాక్షరము యతి స్ధానము ,,,యతికి బదులుగా ప్రాస యతి కూడ వాడ వచ్చు,,

c)...ప్రాస నియమము లేదు,,,

d).. అక్షర నియతి లేదు...

ఆ.వె

పాము కుండు విషము *పడగ కోరలయందు

మనిషి కెల్ల విషము *మహిని జూడ

నదుపులేని నోట *నలుసు మాటలు జారు

వినుము జ్యోతి మాట *వెలుగు బాట ..

(శ్రీమతి Nagajyothi Ramna Susarla ...,,ముఖపుస్తకం)

గణ విభజన

సూర్య--సూర్య--సూర్య----ఇంద్ర--------ఇంద్ర

U |--------U |-------| | |--- ----| | | U------| | U |
పాము--కుండు--విషము--పడగకో--రలయందు

సూర్య-సూర్య--సూర్య--సూర్య---సూర్య

| | |------U |-------| | |----- -- | | |--------U |
మనిషి--యెల్ల--విషము--మహిని--జూడ

సూర్య-సూర్య-సూర్య-ఇంద్ర-----ఇంద్ర

| | |-------U |----U |----- | | | U--------| | U |
నదుపు--లేని--నోట--నలుసుమా--టలుజారు

సూర్య సూర్య సూర్య సూర్య సూర్య
| | | U | U | | | | U |
వినుము.--జ్యోతి--మాట--వెలుగు--బాట

అ,వె

ప్రాణ కోటి యెపుడు *ప్రకృతి వశమునసె

ఉద్భవించు చుండు *యూపిరొదులు

పరిమితంబు నిదియు *ప్రాణులకే గాని

ధాత యెచటి కెపుడు *తరలి పోడు!!

(శ్రీ PVR Gopinath....ముఖపుస్తకము)

సూర్య-సూర్య--సూర్య-- ఇంద్ర - ఇంద్ర

U |-- U |-- | | |-- | | | |--- | | | |
ప్రాణ -కోటి -యెపుడు--ప్రకృతివ -శమునసె

సూర్య-సూర్య -సూర్య- సూర్య-సూర్య

U |--- U |--- U |---- U |------- -| | |
ఉద్భ--వించు--చుండు--యూపి--రొదులు

సూర్య---సూర్య--సూర్య--ఇంద్ర--ఇంద్ర

| | |--- U |--- | | |--- ---- U | |-------UU |
పరిమి--తంబు--నిదియు--ప్రాణుల--కేగాని

సూర్య--సూర్య--సూర్య--సూర్య--సూర్య

U |--- --| | |--------| | |-------| | |------U |
ధాత--యెచటి--కెపుడు--తరలి--పోడు

పై రెండు పద్యములు...ఆట వెలది నియమములన్నీ పాటింపబడి ఆటవెలదికి ఉదాహరణలు గానిలచినవి..

( శ్రీమతి నాగజ్యోతి రమణ సుసర్ల....శ్రీ గోపినాథ్ పిన్నలి గార్లకు ధన్యవాదములు)

2..తేటగీతి.,,

a)..ఒక సూర్యగణము.,,2 ఇంద్ర గణాలు 2 సూర్య గణాలు ఏపాదానికాపాదం 5 గణాలుంటాయి,,,

b)..ప్రతి పాదానికి నాలుగవ గణం ప్రధమాక్షరము యతి స్థానము.,,ప్రాసయతి కూడ వాడ వచ్చు,

c)..ప్రాస నియమము లేదు

d)..అక్షర నియతి కూడ లేదు

ఉదాహరణకు

పాల్కడలి పుత్రికాస్తన పద్మసరసిఁ

దిరుగు రాజ హంసవు నిను స్మరణఁజేయు

నెదల వసియించి రహిమించు నదయ మూర్తి

పాహి లక్ష్మీనృసింహ కృపా విభూష

పైన ఉదహరించిన పద్యమును గణ విభజన చేసి చూసిన యెడల,,,,

గణ విభజన

సూర్య -ఇంద్ర - ఇంద్ర -సూర్య- సూర్య

U | | | U | U | | U | | | |
పాల్క -డలిపుత్రి -కాస్తన- పద్మ- సరసిఁ

సూర్య -ఇంద్ర -ఇంద్ర -సూర్య - సూర్య

| | | U | U | | | U | | | U |
దిరుగు -రాజహం -సవునిను -స్మరణఁ -జేయు

సూర్య ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

| | | | | U | | | U | | | | U |
నెదల -వసియించి -రహిమించు- నదయ -మూర్తి

సూర్య -ఇంద్ర -ఇంద్ర -సూర్య -సూర్య

U | U U | U | | U | U |
పాహి -లక్ష్మీనృ -సింహకృ -పావి -భూష

తే.గీ

సగము మేనయ్యె పార్వతి శంకరునకు

వదనమందున తావిచ్చె వాణిపతికి

జలనిధి సుతతాసతియయ్యె చక్కగ ముర

హరుని వక్షస్థలమ్మున నమరె లక్ష్మి

( శ్రీమతి Dr.Umadevi Balluri...,,ముఖపుస్తకము)

గణ విభజన చేసి చూసినచో..,...

సూర్య-----ఇంద్ర------ఇంద్ర----సూర్య--సూర్య

| | |---------U U |-------U | |-----U |-----| | |
సగము--మేనయ్యె--పార్వతి--శంక--రునకు

సూర్య--ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

| | |--------U | -----|UU ------|U |--------| | |
వదన--మందు నతావి --చ్చెవాణి--పతికి సూర్యఇంద్రఇంద్రసూర్యసూర్య

| | |--------| | | U--------| | | U------------U |-----| | |
జలని--ధిసుతతా---సతియయ్యె--చక్క-గముర

సూర్య -- ఇంద్ర----ఇంద్ర----సూర్య--సూర్య

| | |--------UU|------U||-----------| | |------U |
హరుని--వక్షస్థ---లమ్మున--నమరె--ల క్ష్మి

(శ్రీమతి డా"ఉమాదేవి బల్లూరి గార్కి ధన్యవాదములు)

పై పద్యములు రెండు ప్రతి పాదము నందు ఒక సూర్యగణము రెండు ఇంద్ర గణములు రెండు సూర్య గణములు వచ్చి..తేటగీతి నియమములు పాటింపబడి
తేటగీతి పద్యమునకు ఉదాహరణలు గా నిలిచినవి.....,,,,,

సీస పద్యం.....
మనం పాట లాగా పాడుకోవడానికి బాగా వీలుండే పద్యం సీసమే! పూర్వం పౌరాణిక నాటకాలలో, ఇలాంటి సీస పద్యాలు ఎక్కువ గా ఉండేవి. ఇంకా వ్రాయడం సులువు. , ఇంటి పేర్లు, పేర్లు కష్టమైన గురు లఘువులు ఉన్నవి, అన్నీ ఇందులో సులభంగా ఇమిడి పోయే పద్యం ఇది. బాగా సాదన చేసుకుంటే అన్ని విధాల ఉపయోగ పడుతుంది. ఇది కూడా సూర్యేంద్ర గణాలతో ఉండేదే కాబట్టి, ఆటవెలది, తేట గీతి లాగ ఆడుకుంటూ పాడుకుంటూ వ్రాసెయ్యొచ్చు.

ఈ పద్యం లో, నాలుగు పెద్ద పాదాలు ఉంటాయి.

ఆ నాలుగు పెద్ద పాదాలనూ..మళ్ళీ నాలుగు పెద్ద పాదాలుగా, నాలుగు చిన్న పదాలుగా విడగొట్టి రాస్తారు.దీని స్వరూపం ఇలా ఉంటుంది.

ఒకటో పాదం :-- ఇంద్ర - ఇంద్ర - ఇంద్ర - ఇంద్ర -..... పెద్ద పాదం.
రెండో పాదం:-- ఇంద్ర - ఇంద్ర - సూర్య - సూర్య-.... చిన్న పాదం.

మూడు..,.. నాలుగూ... .......పాదాలు

ఐదూ..,,,,, ఆరూ.. .పాదాలు

ఏడు........ ఎనిమిదీ.. పాదాలు

వరుసగా ఒకటీ రెండూ పాదాల వలెనే ఉంటాయి.

ఇలాగే..ప్రతి పాదం లోని మొదటి గణం మొదటి అక్షరానికీ.. మూడవ గణం మొదటి అక్షరానికీ యతి చెల్లాలి.

ప్రాస యతి కూడా చెల్లుతుంది.

ఈ పద్యానికి ప్రాస నియమము లేదు.

అక్షర నియతి లేదు

సీస పద్యం పూర్వ భాగం వ్రాసిన తర్వాత దాని కింద ఒక తేటగీతి లేక, ఒక ఆట వెలది గానీ వ్రాయాలి. అప్పుడే.. సీసం పూర్తి అయినట్టు లెక్క. ఇలా వ్రాయడాన్ని "ఎత్తు గీతి" అంటారు.

ఇక మనకందరకూ బహుగా పరిచయమున్న ఒక పద్యానికి గణ విభజన చేసి చూద్దామా..

సీ,,

కమలాక్షు నర్చించు కరములు కరములు

శ్రీనాధు వర్ణించు జిహ్వ జిహ్వ

సురరక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు

శేష శాయి కి మొక్కు శిరము శిరము

విష్ణు నాకర్ణించు వీనులు వీనులు

మధువైరి దవిలిన మనము మనము

భగవంతు వలగొను పదములు పదములు

పురుషోత్తముని మీది బుద్ధి బుద్ధి.

పై పద్యానికి గణ విభజన చేసినచో.,,,

ఇంద్ర ఇంద్ర ఇంద్ర ఇంద్ర

| | U | U U | | | | | | | | |

కమలాక్షు- నర్చించు - కరములు-కరములు

ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

U U | U U | U | U |

శ్రీనాధు -వర్ణించు- జిహ్వ -జిహ్వ

ఇంద్ర ఇంద్ర ఇంద్ర ఇంద్ర

| | U | | | U | U | | U | |

సురరక్ష -కునిజూచు - చూడ్కులు -చూడ్కు లు

ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

U | U | | U | | | | | | |

శేషశా- యికిమొక్కు- శిరము -శిరము

ఇంద్ర ఇంద్ర ఇంద్ర ఇంద్ర

UIU UUI UII UII

విష్ణునా -కర్ణించు -వీనులు - వీనులు

ఇంద్ర ఇంద్ర సూర్య సూర్య

| | U | | | | | | | | | | |

మధువైరి - దవిలిన -మనము- మనము

ఇంద్ర ఇంద్ర ఇంద్ర ఇంద్ర

| | U | | | | | | | | | | | | |

భగవంతు -వలగొను - పదములు -పదములు

ఇంద్ర------- ఇంద్ర -----సూర్య-- సూర్య

| | U | | | U | U | U |

పురుషోత్త -మునిమీది- బుద్ధి - బుద్ధి

దీనిని సీసస పద్యం పూర్వ భాగం అంటారు...దీని తరువాత తప్పని సరిగా ఆటవెలది గాని..,,తేటగీతి గాని వ్రాసి సీసస పద్యం ముగించాలి

""నల, నగ, సల, భ, ర, త"" లు. ఇంద్ర గణాలు.

"గల లేక హగణం" మరియూ "న "గణాలు సూర్య గణాలు

ఇవి ఎప్పుడూ మనసులో తిరుగుతూ ఉంటేనే మనం ఆట వెలది తేటగీతి సీస పద్యాల్ని సమర్ధవంతం గా వ్రాయగలము అనే విషయాన్ని గుర్తుంచు కోవాలి.

ఈ రోజుతో ఛందశ్శాస్త్రం పాఠాలు ముగించ బడినవి వాస్తవానికి పద్య రచనకు ఛందస్సుతోపాటు, సంధులు, సమాసములు,అలంకారములు నేర్చుకొనట తప్పనిసరి..,అయినప్పటికీ మిత్రులందరు కొంత అవగానకు వచ్చినారని ఇంతటితో విరమించు చున్నాను .,

సమాప్తం.,,,
సర్వేజనా సుఖినోభవంతు ,,ధన్యవాదములు



# అమ్మతనం అంటే

- **శ్రీమతి** గంటి భానుమతి- **హైద్రాబాద్**

నాన్నగారు పోయి 14 రోజులయింది.

అమ్మ నాతో ఉండాలని అన్నారు..ఈ నిర్ణయం నాది కాదు.ఇంట్లో వాళ్ళందరిది.మిగిలిన వాళ్ళంతా పిల్లలు ,మొగుళ్ళున్నవాళ్ళు. నాకు అది ఏంలేదు.అదొక్కటే వాళ్ళందర్నీ ఏకం చేసింది.అందుకే అలా డిసైడ్ చాసారు.

అమ్మకి ఓగదిని కేటాయించగలను.ఇది కూడా ఓకారణం కావచ్చువాళ్ల నిర్ణయానికి.

"అమ్మని నువ్వు తీసుకెళ్ళాలి. మా అందరి సంగతి నీకుతెలుసు.సంసారం ఆ వైపు వాళ్ళు ఈ వైపు వాళ్ళు రాకలు పోకలు . అమ్మకి ప్రశాంతత ఉండదు. ఆమెకి ఓ గదిని కేటాయించలేం,మీ ఇల్లయితే అన్నింటికి సౌకర్యంగా ఉంటుంది."

నేను ఏం మాట్లాడ లేదు .నా మౌనం అంగీకారం అయింది.

"మీయింటికి దగ్గర్లోనే ఓ ఆసుపత్రి కూడా ఉందన్నావుకదా, ఆ కారణం కూడా ఒకటి, నిన్నే తీసుకుని వెళ్ళమనడానికి..."

ఆ మాట నిజమే.మాకు చాలా దగ్గర్లోనే ఓ ఆసుపత్రి ఉంది.అందుబాటులో డాక్టర్లు కూడా ఉంటారు.

అమ్మ ఆరోగ్యం బాగా లేదు కాన్సరుతో బాధ పడుతోంది.ఆసుపత్రి అవసరం ఏ క్షణంలోనైనా రావచ్చు.

అందరం తలో కొంత వేసుకుని అమ్మని ఓ నర్సింగ్ హోమ్ లో పెట్టచ్చు. అది పెద్ద కష్టం కాదు,కానీ, ఎందుకైనా మంచిదని అమ్మని కూడా అడిగాము.నిర్ణయం అమ్మకే వదిలేసాము..

అమ్మ నా దగ్గర ఉండడానికి ఇష్టపడుతుందని నేననుకోను. మామధ్య అంత దగ్గరతనం లేదని నాకు తెలుసు.రానంటుందని అనుకున్నాను.

కాని, ఆశ్చర్యం, తను నాతో రావడానికే యిష్ట పడింది.......అక్కడెక్కడో పోయేకన్నా నా వాళ్ళ మధ్య పోవడం మంచిదనిపిస్తోంది. అని అంది.

నేను అమ్మ సంతానంలో పెద్దదాన్ని. నా తరవాత ఇద్దరు మొగపిల్లలు ఆవెనక యిద్దరు చెల్లెళ్ళు అందుకని నాకు ఎన్నో పనులు చెప్పేది. నాకే ఎందుకు చెప్తావు అని దెబ్బలాడేదాన్ని, కోపం వచ్చేది.నేను చెయ్యనని అంటే తిట్టేది.

నేను ఇంకా గట్టిగా అరిచేదాన్ని మా ఇద్దరి మధ్య వాదన. మాటల యుద్ధం.ఇది ఓ రెగ్యులర్ ఫీచర్.ఇది ఓ రోజు కాదు.యెన్నో రోజులు,నెలలు,ఏళ్ళు.మా మధ్య మాటలంటే పోట్లాటే.తల్లీ కూతుళ్ళు ఇలాగే శత్రువుల్లాగా ఉంటారా.......

అందుకే మాఇద్దరి మధ్య గొప్ప సంబంధం ఉందని నేను ఎప్పుడు అనుకోలేదు. అమ్మకి నచ్చే పనులు నేను చేసేదాన్ని కాదు నాకు నచ్చేలాంటి పని అమ్మ చెయ్యదు అని నా అభిప్రాయం.

మేమిద్దరం మాట్లాడుకున్నది తక్కువ పోట్లాడుకున్నది ఎక్కువ.అమ్మ మాటలు నన్ను కష్టపెడితే నా మాటలు అమ్మని .....ఇది ఇంట్లో వాళ్ళు అందరు ఒప్పుకున్న విషయం..

భోజనాల దగ్గర రోజు గొడవే..ఆ తరవాత అందరు నన్నే తిట్టేవారు. అన్నింటికి గొడవపెట్టి తినే వాళ్ళని కూడా సరిగ్గా తిననియ్యవు అని. దానితో నాకు, ఇంకా కోపం వచ్చేది. భోంచేయకుండా వెళ్ళిపోయేదాన్ని.అమ్మ నాకు అన్నం పెట్టదు, అన్న భావం నాలో ఎక్కువే అయింది కానీ తగ్గలేదు.

ఆ,తరవాత మా పెద్దమ్మ భర్త పోతే, ఒక్కత్తి ఉండలేక నన్ను పెంచుకుంటానని అడిగింది.నేను సరే అన్నాను. మరి అమ్మ వ్యతిరేకించిందో లేదో నాకు తలీదు.నాన్న వద్దన్నారు కాని నేను వెళ్తానని అనేసరికి, ఇంక ఎవరూ ఏం మాట్లాడలేదు.అందుకని అమ్మతో సంబంధం లో పెద్ద మార్పు ఏంలేదు అలాగే ఉండిపోయింది.సెలవలకి ఇంటికి వెళ్ళేదాన్ని, కానీ ఏం మాట్లాడేదాన్ని కాదు.

కానీ అమ్మ మాత్రం నేనుఇంట్లో, లేనప్పుడు, ఇంట్లో జరిగిన విషయాలు అన్ని నాకు చెప్పేది. ఎన్నో విషయాల్లో కలిపించుకుని మాట్లాడేది. నేను బాగా చదువుతున్నందుకు సంతోషంగా ఉందని అనేది. కాని నేను వాటికి పెద్ద ప్రాముఖ్యం ఇచ్చేదాన్ని కాదు.

నేను కాలేజికి వచ్చినా కూడా నాకు ఫోన్లు చేస్తూండేది. ఏదో అనేదాన్ని.కాని అమ్మ మాత్రం యెంతో ప్రేమగా మాట్లాడేది.కాని నాకు మాత్రం ఆప్రేమ రాలేదు,పైగా, అమ్మ లాగా చూపించాలని నేను ఎపుడూ అనుకోలేదు. అదో నాటకం అని అనుకునేదాన్ని.పెద్దమ్మ చనిపోయక, హాస్టల్ లో ఉండాల్సివచ్చింది. ప్రతీరోజు ఫోన్ చేసేది గ్రీటింగ్ లు పంపేది అయినా సరే అమ్మకి దగ్గర అవలేదు.

ఇలాంటి సమయంలో నా పెళ్ళి అయింది. నేను వెళ్ళి పోయాను ..ఇంక ప్పుడు అమ్మ పూర్తిగా పరాయి మనిషి అయింది

ఇప్పుడు, ఇన్నేళ్ళ తరవాత, అమ్మ నా దగ్గరికి రావలసి వచ్చింది.ఇద్దరి మధ్యా ఓ బంధం ఉంది అది రక్త సంబంధం..ఆ సంబంధంలో నా వంతు భాగం,నిర్వర్తించడానికి మానసికంగా తయారవుతున్నాను. నాన్న నెల మాసికం , అయ్యాక తమ్ముడు అమ్మని తీసుకుని వచ్చాడు.అమ్మ చాలా సంతోషంగా వచ్చింది.

మాకు దగ్గర్లోనే ఉన్న ఓ ఆశ్రమంలో ముందే మాట్లాడి ఉంచాను.అమ్మని అవసరం అనిపిస్తే చేర్పిస్తానని..

అందుకు వాళ్ళు ఒప్పుకున్నారు.అందుకని అమ్మ రాగానే ఓసారి ఆశ్రమానికితీసుకెళ్ళి చూపించాను.వాళ్ళందరిని పరిచయం చేసాను.

మర్నాడు యూనివర్సిటీకి వెళ్తూ, అమ్మని ఆశ్రమంలో దింపి వెళ్ళిపోయాను.కాని,ఆరోజు మాత్రం ఎప్పటిలాగా సాయంత్రం కాకుండా తొందరగానే వచ్చేసాను.

వస్తూనే అమ్మని తీసుకొచ్చాను.మా యిద్దరి మధ్య పెద్దగా మాటలేంలేవు.నా పని నాది..అమ్మని టీవి ముందు కూచోపెట్టాను.

అమ్మకి,ఏటైముకు ఏం ఇవ్వాలో అన్ని కూడా ఓ ఛార్ట్ లో రాసి తమ్ముడు,నాకిచ్చాడు. ఆ చార్ట్ ని వంటింట్లో పెట్టాను.సాయంత్రం,ఇవ్వాల్సినవి, రెండు బిస్కట్లు. ఏది తాగుతానంటే అది. అందుకని,అమ్మని అడిగాను. ఆమె బత్తాయి రసం లేకపోతే,,కొబ్బరి నీళ్ళు.అంది . ఆ రెండు ప్రస్తుతానికి యింట్లో లేదు ఆరెండు లేకపోతే ఏది ఇవ్వాలి........ఆమెనే అడగాలి..

బత్తాయిలు నాకు పెద్దగా యిష్టంలేదు.అందుకని దాన్నికొనను. ఈసారి వస్తూ వస్తూ బత్తాయిలు, కొని తేవాలి కొబ్బరి నీళ్ళు అంతే . ఈ సారి బయటికి వెళ్ళినపిపుడు ఛెట్టు కింద ఉండే కొబ్బరి బొండాల అబ్బాయికి చెప్పాలి రోజూ ఓ మూడు తెచ్చి యివ్వమని. ప్రస్తుతానికి ఆ రెండూ లేవు మరి ఏంచెయ్యనూ, పోనీ ఇంట్లో , మాజా ఉంది, అది ఇస్తానని అన్నాను.అమ్మ వద్దంది.టీ చేసి యిచ్చాను

ఏడు గంటలకి భోజనం పెట్టాలి. మందులు వేయాలి..ఏం మందులో ఓ సారి చూడాలి .అమ్మ బ్యాగులోంచి మందుల డబ్బా తీసి నాకు అర్ధం అయ్యేలాగా ,ఏ మందు ఎప్పుడో టైముతో సహా రాసుకున్నాను.అన్నీ కూడా ఓ నెల రోజులు వస్తాయి.

ఒక్క రోజులోకొత్త రొటీన్ కి అలవాటు పడ్డాను.ఈకొత్త బాధ్యత ఓ డ్యూటి గా చేయడానికి నిశ్చయించుకున్నాను

ఓవారం రోజులు యూనివర్సిటీకి సెలవలు. అప్పుడు అమ్మకి కొంచెం దగ్గర అయ్యాను.. అమ్మ ఆశ్రమంకి వెళ్తానంటే వద్దన్నాను. నేను ఇంట్లో లేనప్పుడు అక్కడికి వెళ్ళచ్చు అని అన్నాను.సాయంత్రం ఆశ్రమంలో వాళ్ళు ఓ పది మంది వచ్చారు

"అమ్మా,,! మీ అమ్మని కింద సెల్లార్ లోకి తీసుకెళ్తాం, అక్కడయితే అందరం ఫ్రీ గా ఉంటాము ".అమ్మ వైపు చూసాను .అమ్మ కూడా ఉత్సాహం చూపించింది.వీల్ చెయిర్ లో కూచోపెట్టి కిందకి తీసుకెళ్ళాను ఓ గంట తరవాత.అమ్మకి మందు వేసే టైము..అందుకోసం,ఆమెని తీసుకురావడం కోసం వెళ్ళాను అక్కడ అమ్మ ఏదో చెప్తోంది అందరూ ఎంతో నిశ్శబ్ధంగా , ఆసక్తిగా ,వింటున్నారు.ఆశ్చర్యపోయాను.ఆమె ఏంచెప్తోందివీళ్ళుఅంత శ్రద్ధగా వింటున్నారు.ఇది నాకు కొత్త.

"మీ అమ్మకి ఎన్నోతెలుసు. భలే మంచి విషయాలు చెప్పారు."

ఇది నాకు తెలియదు.

"ఆవిడ నాలుక చివర్నే అన్ని పురాణాలు ఎంత జ్ఞానమో మాకు. బాగా కాలక్షేపం అయింది."

ఇది కూడా నాకు తెలియదు.

"రోజూ ఈటైముకి రావచ్చా!, లేదంటే మాదగ్గరకైనా తీసుకెళ్తాం."

అమ్మ వచ్చి ఒక్క రోజు కూడా కాలేదు అప్పుడే ఇంత మందిని ఆకట్టుకోగలిగిందా......

మొదటిసారిగా అమ్మని కొత్తగా చూస్తున్నాను.అదికూడా చాలా దగ్గరగా.సెలవలు కాబట్టి ఎక్కువ సేపు అమ్మ, నేను చాలా సార్లు ఎదురెదురుగా ఉంటున్నాము.

అంతకుముందు నా ఇంటి విషయాలు, అమ్మ నేను ఎప్పుడు మాట్లాడుకోలేదు మొదటి సారిగా మాట్లాడుకున్నాము.నా భర్త,పోయి చాలా ఏళ్ళయింది..పిల్లలు,విదేశాల్లో ఉంటున్నారు.ఇద్దరం ఒక్కొక్కళ్ళమే అదొక్కటే ,ఇప్పుడు మా యిద్దరికి కామన్.

"నువ్వు చాలా కష్ట పడ్డావు. ఒక్కదానివే పిల్లల్ని పెట్టుకుని ఉన్నావు.నేను ఎప్పుడూ బాధపడేదాన్ని ఎలా చేసుకుంటున్నావో ఏం కష్టపడుతున్నావో ,ఎలా సంసారాన్ని నెట్టుకొస్తున్నావో అని.అయినా మొగపిల్లల్ని పెంచడం కష్టం ,,ఆడపిల్లలు ఎలా అయినా సర్దుకు పోతారు....ఇది నా అనుభవం ........"

ఆశ్చర్యంగా చూసాను. అంటే నన్నుపెంచడం కష్టం కాలేదా!

మరి మా మధ్య దూరానికి కారణం!

.రోజులు గడస్తున్న కొద్దీ ఇమోషన్స్ లో మార్పు వస్తుందా.!ఆ మార్పు లో మాయ ఉంటుందా! మంత్రం ఉంటుందా! ఆలోచిస్తున్నాను.

నేను ఎక్కువ మాట్లాడలేదు,అమ్మనా మౌనం అర్థం చేసుకుని తను మాటలు ఆపేసింది.

మా మధ్య ఎక్కువ మాటలు ఉండవు అయినా..ఆ నిశ్శబ్ధం లోంచే ఏవో మాటలు.

ఎందుకో ఆరోజు అన్నాన్ని చేత్తో తినలేకపోయింది. పక్కనే కూచుని చెంచాతో నోట్లో పెట్టాను చీర మీద పడకుండా ఓ నాప్ కిన్ ని మెడకి సద్దాను..అమ్మ సన్నగా నవ్వింది.

“నువ్వు చిన్నగా ఉన్నప్పుడు, యిలాగే, ఓ బిబ్ కట్టి ఫారెక్స్ పెట్టేదాన్ని.”

“మనం ఎప్పుడూ పోట్లాడుకునేవాళ్ళం కదా….”.అని అన్నాను.అమ్మ నావైపు నవ్వుతూ చూసింది.

